



EVENING EDITION

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
26 అక్టోబర్ 2024
పేజీలు: 02




1974 -2024; 50 సంవత్సరాల

## నట ప్రస్థానం..
## ఎనలేని ఆనందం!

టాలీవుడ్‌లో పరిచయం అక్కర్లేని పేరు మెగాస్టార్ చిరంజీవి. కొణిదెల శివశంకర వరప్రసాద్‌గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత చిరంజీవి పేరు మార్చుకుని తెలుగు ఇండస్ట్రీలో అగ్ర నటుడిగా ఎదగడమే కాకుండా ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకున్న నటుడిగా రికార్డు కూడా సృష్టించాడు. ఇప్పుడు బుక్ మై షో లాంటి ఆన్‌లైన్ టికెట్ వెబ్‌సైట్స్ ఉన్నాయి కానీ అప్పట్లో మెగాస్టార్ సినిమా విడుదల అవుతుందంటే చాలు అభిమానులతో పాటు సినీ లవర్స్ థియేటర్ల ముందు క్యూ కట్టేవారు. ఇక చిరంజీవి వెండితెర పైకి రాకముందు రంగస్థలం మీదా నాటకాలు వేసిన విషయం తెలిసిందే. అయితే రంగస్థలం మీదా తాను వేసిన తొలి నాటకమే తనకు ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకువచ్చింది అంటూ 50 ఏండ్ల నాటి జ్ఞాపకాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ.. 'రంగస్థలం' మీద నా తొలి నాటకం 'రాజీనామా'. నర్సాపుర్‌లోని వైఎన్ఎమ్ కాలేజీలో ఈ నాటకం జరిగింది. కోన గోవింద రావు గారి రచనలో నా తొలి గుర్తింపు ఇది. ఈ నాటకంలో నటన వలన ఉత్తమ నటుడిగా అవార్డు కూడా అందుకున్నాను. నటుడు కావాలన్న కళ ఇక్కడినుంచే మొదలైంది. ఈ నాటకం జరిగి నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది అంటూ చిరు రాసుకోచ్చాడు.



## యమునలో విషపు నురుగులు

యమునా నదిలో కాలుష్య స్థాయి మరింతగా పెరిగింది. కాళింది కుంజ్ ప్రాంతానికి చెందిన ఒక వీడియోలో యమునా నది ఉపరితలంపై విషపూరిత నురుగుతో కూడిన మందపాటి పొర కనిపిస్తోంది. ఈ నదిలో గత కొన్ని రోజులుగా నురుగు కనిపిస్తోంది. వారాంతాల్లో యమునా ఘాట్‌లను శుభ్రం చేసే ఒక స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఇక్కడి పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. నదిలో నురుగు ఎక్కువగా ఉందని, ఇది చర్మంతో పాటు కళ్లకు కూడా ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఢిల్లీలో వాయుకాలుష్యం, యమునలో విషపు నురుగలకు ఆప్ కారణమంటూ బీజేపీ విమర్శిస్తోంది. ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా యమునలో స్నానం చేసిన కొన్ని గంటలకు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన వైద్యులను సంప్రదించారు. వారు ఆయనకు చికిత్స అందించాక, విశ్రాంతి అవసరమని సూచించారు. యమునా ప్రక్షాళన విషయంలో కేజ్రీవాల్ ప్రభుత్వం మోసం చేసిందని వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు.



## నందిగం సురేశ్‌పై మరో కేసు

బాపట్ల వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై మరో కేసు నమోదైంది. గతంలో అమరావతి ఉద్యమానికి మద్దతిచ్చేందుకు రైతుల శిబిరాలకు వచ్చిన ప్రస్తుత మంత్రి సత్యకుమార్‌పై నందిగం సురేశ్, అతని అనుచరులు దాడి చేశారని ఓ బీజేపీ నేత ఫిర్యాదు చేశారు. ఆ దాడిలో సురేశ్ స్వయంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. కాగా ఇప్పటికే టీడీపీ ఆఫీసుపై దాడి, ఓ మహిళ హత్య కేసులు ఆయనపై నమోదయ్యాయి.




## 255 పరుగులకే కివీస్ ఆలౌట్
# టీమిండియా టార్గెట్ 359


పుణె టెస్టులో న్యూజిలాండ్ జట్టు భారత్‌కు 359 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. మ్యాచ్‌లో మూడో రోజైన శనివారం ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌటైంది. దీంతో కివీస్ జట్టు 358 పరుగుల ఆధిక్యంలోకి వెళ్లింది. కివీస్ మూడో రోజు 5 వికెట్ల నష్టానికి 199 పరుగులతో ప్రారంభించింది. జట్టు స్కోరు 231 వద్ద ఆరో దెబ్బ తగిలింది. ఇక్కడి నుంచి కివీస్ జట్టు 24 పరుగులకే చివరి 5 వికెట్లు కోల్పోయింది. అజాజ్ పటేల్ (1 పరుగు), మిచెల్ సాంట్నర్ (4 పరుగులు), టామ్ బ్లండెల్ (41 పరుగులు)లకు రవీంద్ర జడేజా పెవిలియన్ దారి చూపించాడు. కాగా, టిమ్ సౌథీ (0)ను ఆర్ అశ్విన్ అవుట్ చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో వాషింగ్టన్ సుందర్ 4 వికెట్లు తీశాడు. రవీంద్ర జడేజా 3 వికెట్లు, రవిచంద్రన్ అశ్విన్ 2 వికెట్లు తీశారు. శుక్రవారం టామ్ లాథమ్ 86 పరుగులు చేసి, విల్ యంగ్ (23 పరుగులు), డారిల్ మిచెల్ 18, డెవాన్ కాన్వే 17, రచిన్ రవీంద్ర 9 పరుగులు చేసి ఔట్ అయ్యారు.భారత జట్టు తొలి ఇన్నింగ్స్ 156 పరుగులకే కుప్పకూలింది. గురువారం టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. సిరీస్‌లో టీమిండియా 0-1తో వెనుకంజలో ఉంది.

భారత్: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్.

న్యూజిలాండ్: టామ్ లాథమ్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, విల్ యంగ్, రచిన్ రవీంద్ర, డారిల్ మిచెల్, టామ్ బ్లండెల్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సౌథీ, మిచెల్ సాంట్నర్, అజాజ్ పటేల్, విలియం ఓ రూర్కే.

### లంచ్ బ్రేక్.. రోహిత్ మళ్లీ విఫలం.. దూకుడుగా యశస్వి..

భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టీమ్ఇండియా దూకుడుగానే ఆడుతోంది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ (8) మరోసారి నిరాశపరిచాడు. కీలక సమయంలో వికెట్ సమర్పించాడు. మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ (77), శుభ్‌మన్ గిల్ (23) వేగంగా పరుగులు రాబడుతున్నారు. యశస్వి మరింత దూకుడుగా ఆడేస్తున్నాడు. దీంతో మూడోరోజు లంచ్ బ్రేక్ సమయానికి భారత్ స్కోరు 12 ఓవర్లలో 81/1కి చేరింది. రోహిత్‌ను శాంట్నర్ ఔట్ చేశాడు. భారత్ విజయానికి ఇంకా 278 పరుగులు అవసరం. ఇవాళ రెండు సెషన్ల ఆట టీమ్ఇండియాకు అత్యంత కీలకంగా మారనుంది. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 259 పరుగులు చేయగా.. భారత్ 155 రన్స్‌కు ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ 255 పరుగులు చేసింది.359 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ఇన్నింగ్స్ ను ధాటిగా ఆరంభించింది. జైశ్వాల్ రెండో బంతికే సిక్సర్ బాది భారత్ ఖాతా తెరిచాడు. మరో ఎండ్ లో కెప్టెన్ రోహిత్ కూడా తొలి బంతికి ఫోర్ కొట్టి దూకుడు చూపించాడు. వేగంగా వెళ్తున్న భారత్ ను తొలి ఇనింగ్స్ హీరో సాంట్నర్ మరోసారి దెబ్బ కొట్టాడు. అద్భుత బంతితో రోహిత్ (8) ను పెవిలియన్ కు చేర్చాడు. దీంతో టీమిండియా కష్టాల్లో పడుతుందని భావించినా.. జైశ్వాల్, గిల్ కివీస్ కు ఆ అవకాశం ఇవ్వలేదు. ఇద్దరూ బౌండరీల వర్షం కురిపించారు. ఇద్దరూ 38 బంతుల్లోనే అజేయంగా 47 పరుగులు జోడించారు. గిల్ నాలుగు బౌండరీలు బాదగా.. జైస్వాల్ 3 ఫోర్లు.. 3 సిక్సులతో సత్తా చాటాడు. 5 వికెట్ల నష్టానికి 198 పరుగుల వద్ద బ్యాటింగ్ కొనసాగించిన న్యూజిలాండ్ 255 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో భారత్ కేవలం 156 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్ లో న్యూజిలాండ్ 259 పరుగులు చేసింది.



## గ్లామర్ డోస్ పెంచేసిన కామాక్షి

కామాక్షి భాస్కర్ల.. 2018లో మిస్ తెలంగాణగా నిలిచింది. ఆ తర్వాత సినీరంగంలోకి అడుగుపెట్టి మెల్లిగా అవకాశాలను ఒడిసి పట్టుకుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రియురాలు అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది.ఈ సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైన ఈ వయ్యారి.. మా ఊరి పొలిమేర సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, విరూపాక్ష, పొలిమేర 2 చిత్రాల్లో నటించింది.ఇటీవల సూపర్ హిట్ అయిన ఓం భీమ్ బుష్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. నటనకు ఆస్కారం ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకుంటుంది. ఇటీవలే వచ్చిన మా ఊరి పొలిమేర 2, పొలిమేర 2 చిత్రాలు ఈ బ్యూటీకి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. నిత్యం ఏదోక ఫోటోషూట్ షేర్ చేస్తుంటుంది. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ లుక్కులో కట్టిపడేస్తుంది.



## జార్ఖండ్ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎమ్ఎస్ ధోనీ

త్వరలో జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలకు బ్రాండ్ అంబాసిడర్‌గా భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ నియమితులయ్యారు. ఎన్నికల ప్రచారంలో తన ఫొటోను వినియోగించుకునేందుకు ధోనీ సమ్మతించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ఈ మేరకు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కె.రవికుమార్ తాజాగా వెల్లడించారు. స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమం కింద ఓటర్లలో అవగాహన పెంచేందుకు ధోనీ కృషి చేయనున్నట్లు తెలిపారు.



## నేడు క్యాబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలు!

సీఎం రేవంత్ అధ్యక్షతన ఇవాళ సా.4గంటలకు జరిగే క్యాబినెట్ భేటీలో ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పే అవకాశం ఉంది. వారికి 2 డీఏలు ఇవ్వడంపై ప్రకటన చేసే ఛాన్సుంది. దీంతో పాటు రెవెన్యూ చట్టం ముసాయిదాకు ఆమోదం తెలపడం, గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకం, మూసీ నిర్వాసితులకు ఓపెన్ ప్లాట్ల కేటాయింపు, ఇందిరమ్మ కమిటీలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, అసెంబ్లీ సమావేశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం.



## సోదరుడిని స్వయంగా పోలీసులకు అప్పగించిన మాజీ మంత్రి

ఓ కేసులో నిందితుడిగా ఉన్న తన సోదరుడు శ్రీకాంత్ గౌడ్‌ను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్వయంగా పోలీసులకు అప్పగించారు. మహబుబ్‌నగర్ జిల్లా ఆదర్శ్‌నగర్‌లోని ప్రభుత్వ భూములు, డబుల్ బెడ్రూం ఇళ్లను తప్పడు పత్రాలు సృష్టించి విక్రయించారని నలుగురిపై కేసు నమోదైంది. వారిలో ఉన్న శ్రీకాంత్ గౌడ్ పరారీలో ఉండగా పోలీసులు గాలింపు చేపట్టారు. ఈక్రమంలోనే నిన్న ఆయనను శ్రీనివాస్ గౌడ్ కారులో తీసుకొచ్చి పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



## అమెరికాలో లోకేశ్‌కు ఘన స్వాగతం

ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అమెరికా వెళ్లిన మంత్రి లోకేశ్‌కు శాన్‌ఫ్రాన్సిస్కో ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. నవంబర్ 1 వరకు అమెరికాలోనే ఉండనున్న మంత్రి రేపటి నుంచి పలు ఐటీ, స్టార్టప్ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతావరణాన్ని వారికి వివరించనున్నారు. ఈ నెల 29న లాస్ వేగాస్‌లో జరిగే ఐటీ సర్వీస్ సినర్జీ 9వ సదస్సుకు హాజరవుతారు.



## తెలంగాణవ్యాప్తంగా బెటాలియన్ పోలీసుల ఆందోళన

ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళన చేపట్టారు. మామునూరు బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఆందోళనల నేపథ్యంలో నల్గొండ గ్రామీణ ఎస్ఐ సైదాబాబుకు నిరసన సెగ తగిలింది. ఎస్ఐ గోబ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. పోలీసుల కుటుంబసభ్యులపై సైదాబాబు దురుసుగా ప్రవర్తించారని నిరసనకు దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు నిరసనకు దిగారు. సాగర్ రోడ్డుపై ధర్నా చేపట్టారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4 PM

# హాట్‌గా పూజా హెగ్డే

ఐ హ్యేవ్ ఒన్ సజెషన్ ఫర్ యు... అని సిద్ధు జొన్నలగడ్డ చెప్పిన మాటలను సీరియస్‌గా తీసుకున్నారు నటి పూజా హెగ్డే. అయితే సిద్ధు ఆ సజెషన్ ఇచ్చినప్పుడు అక్కడెక్కడో మంచు కొండల్లో ఉన్నారు. కానీ తానెక్కడుంటే అక్కడే ఆ మాటను ఇంప్లిమెంట్ చేస్తున్నారు నటి పూజా హెగ్డే. ఇంతకీ సిద్ధు ఏమన్నారు? పూజా ఏం చేస్తున్నారు? విన్నారుగా అదీ సంగతి... అలా వెళ్లి చిల్ అవ్వండి అని. ఐ హ్యేవ్ ఒన్ సజెషన్ ఫర్ యు... అని సిద్ధు చెప్పిన మాటలను సీరియస్‌గా తీసుకున్నారు నటి పూజా హెగ్డే. అయితే సిద్ధు ఆ సజెషన్ ఇచ్చినప్పుడు అక్కడెక్కడో మంచు కొండల్లో ఉన్నారు. కానీ తానెక్కడుంటే అక్కడే ఆ మాటను ఇంప్లిమెంట్ చేస్తున్నారు నటి పూజా హెగ్డే. ఇంతకీ సిద్ధు ఏమన్నారు? పూజా ఏం చేస్తున్నారు? విన్నారుగా అదీ సంగతి... అలా వెళ్లి చిల్ అవ్వండి అని.అయితే ఈ వెర్షన్‌నే తనదైన స్టైల్‌లో ఇంప్లిమెంట్ చేసేస్తున్నారు బ్యూటీఫుల్ పూజా హెగ్డే. నచ్చినంత సేపు పడుకోవడం, ఉన్న చోట గెంతులేయడం, టోగ్రాఫర్ చెయిర్‌ని కబ్జా చేయడం..ఒకటేంటీ? పూజా అల్లరిని చూసి ఫిదా అవు తున్నారు నెటిజన్లు. చోటా చోటా సరదాలు లేకుంటే లైఫ్ ఏం బావుంటుందంటూ కొంటెగా కన్నుగీటుతున్నారు.





## భర్తను చెట్టుకు కట్టేసి
# భార్యపై గ్యాంగ్‌రేప్
### మధ్యప్రదేశ్‌లో నవ వధువుపై దారుణం

**మరో ఘటనలో మతిస్థిమితం లేని**
**మహిళపై అఘాయిత్యం**

మధ్యప్రదేశ్‌లో మహిళలకు భద్రత కరువైంది. రెండు రోజుల వ్యవధిలో చోటుచేసుకున్న రెండు లైంగికదాడి ఘటనలు రాష్ట్రంలో సంచలనం రేపాయి. రేవాలో సోమవారం దేవాలయం సమీపంలో పిక్‌నిక్‌కు వెళ్లిన యువ దంపతులపై ఐదుగురు వ్యక్తులు దాడి చేశారు. వారు భర్తను చెట్టుకు కట్టేసి, అతని ఎదుటే భార్యపై సామూహిక లైంగిక దాడి చేశారు. దానిని వీడియో తీసి పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఆన్‌లైన్‌లో ఉంచుతామని బెదిరించారు. ఈ కేసుకు సంబంధించి ఏడుగురిని అరెస్ట్ చేసినట్టు శుక్రవారం పోలీసులు తెలిపారు.

**అర్ధనగ్నంగా రక్తమోడుతూ..**

ఇండోర్‌లో 40 ఏండ్ల మతిస్థిమితం లేని మహిళ రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తుండగా చూసిన 20 ఏండ్ల యువకుడు ఆమెను పొలాల్లోకి తీసుకుని పోయి లైంగిక దాడి చేశాడు. బాధితురాలు ఒంటినిండా రక్తంతో అర్ధనగ్నంగా సాదర్ బజార్ ప్రాంతంలో వెళ్తున్న దృశ్యం సీసీ టీవీలో నమోదైంది. తర్వాత సోను అనే రోజువారీ కూలీని పెట్రోలింగ్ సిబ్బంది అరెస్ట్ చేశారు. బాధితురాలిని దవాఖానకు పంపారు. రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న అత్యాచారాలపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ జీతూ పట్వారీ తీవ్రంగా మండిపడ్డారు. 'ఒక ఆడ కూతురు అత్యాచారానికి గురై రోడ్లపై నగ్నంగా తిరుగుతుండగా, ముఖ్యమంత్రి మాత్రం ఒక ఈవెంట్ లో బిజీగా ఉన్నారు' అని విమర్శిం చారు. రాష్ట్రంలో జంగిల్ రాజ్ ప్రభుత్వం నడుస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిందని, రోజుకు 18 నుంచి 20 మంది బాలికలు అత్యాచారానికి గురవుతున్నారని చెప్పారు.



## సర్కార్ విధానాలపై తిరగబడుతున్న జనం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రాష్ట్రంలో సమస్యల పరిష్కారం కోసం జనం రోడ్లెక్కుతున్నారు. పది నెలల్లోనే ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ సర్కార్‌పై ప్రజలు తిరగబడటంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో మరోసారి ఉద్యమం నాటి పరిస్థితులు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీయే మళ్లీ ప్రత్యర్థి అని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీతో రైతులను దోఖా చేయడం అమానుష మని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం దుర్మార్గమంటూ మండిపడ్డారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల జాతర అనే హామీకి పాతరేసి నిరుద్యోగుల ఆశలను చిదిమేశారని, రోడ్డెక్కినా కనికరించడం లేదని విమర్శించారు.

## సాయి పల్లవిపై భగ్గుమంటున్న నెటిజన్స్

మన టాలీవుడ్ సహా సౌత్ లో కూడా బాగా పాపులర్ అయ్యినటువంటి స్టార్ హీరోయిన్స్ లో నాచురల్ నటి సాయి పల్లవి కూడా ఒకరు. మరి సాయి పల్లవి హీరోయిన్ గా ఇప్పుడు పాన్ ఇండియా వైడ్ సినిమాలు చేస్తుంది కానీ లేటెస్ట్ గా సాయి పల్లవి ఊహించని విధంగా భారీ ఎత్తున నెగిటివిటీ ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది వరకు సాయి పల్లవి ఎలాంటి కాంట్రవర్సీ లలో ఇరుక్కున్న దాఖలాలు లేవు కానీ ఆమె గతంలో చేసిన ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ వ్యాఖ్యలు ఇప్పుడు నేషనల్ వైడ్ గా అటెన్షన్ అందుకున్నాయి. మన దేశపు సైన్యాన్ని పాకిస్తాన్ వారు టెర్రరిస్ట్ లు అనుకుంటారు అని, భారత సైన్యం, పాకిస్తాన్ సైన్యం ఒకటే అంటూ ఆమె చేసిన కామెంట్స్ పట్ల నెటిజన్స్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో "విరాటపర్వం" సినిమా సమయంలో ఈమె చేసిన కామెంట్స్ ఇపుడు వైరల్ అవ్వడం మొదలయ్యాయి. కొంతమంది అయితే దీనిపై సాయి పల్లవి క్షమాపణ చెప్పి వివరణ ఇవ్వాలి అని కూడా ఫైర్ అవుతున్నారు.



## శంషాబాద్ టు వైజాగ్.. 4 గంటలే ప్రయాణం



హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ఎంత సమయం పడుతుంది? సాధారణ రైళ్లలో వెళ్తే 12 గంటలు.. అదే వందేభారత్ రైలులో అయితే 8.30 గంటల్లోనే వెళ్లొచ్చు. కానీ అదే నాలుగు గంటల్లోనే హైదరాబాద్ నుంచి వైజాగ్ వెళ్లగలిగితే ఎలా ఉంటుంది.. అతి త్వరలోనే ఆ కోరిక తీరబోతుంది. హైదరాబాద్ నుంచి వైజాగ్ మధ్య రైలు ప్రయాణ సమయాన్ని తగ్గించే ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళిక కీలక దశకు చేరుకుంది. ఈ మేరకు శంషాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య సెమీ హైస్పీడ్ రైలు కారిడార్ ఎలైన్‌మెంట్ ఖరారైంది. సికింద్రాబాద్ నుంచి వైజాగ్‌కు ప్రస్తుతం రెండు మార్గాల్లో రైళ్లు వెళ్తున్నాయి. మొదటిది వరంగల్-ఖమ్మం-విజయవాడ మార్గం. రెండోది నల్గొండ-గుంటూరు-విజయవాడ. ఈ రెండు మార్గాల్లో గంటకు 110 నుంచి 130 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణిస్తున్నాయి. కానీ గంటకు 220కి.మీ. వేగంతో రైల్లు ప్రయాణించేలా ఇప్పుడు కొత్త మార్గాలను రైల్వే శాఖ ప్రతిపాదించింది. ఇందులో ఒకటి హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిని అనుకుని ఉన్నట్లుగానే ఉంటుంది. దీన్ని సూర్యాపేట, విజయవాడ మీదుగా మొదటి మార్గాన్ని ప్రతిపాదించింది. ఇందులో భాగంగా వైజాగ్ నుంచి విజయవాడ, సూర్యాపేట మీదుగా కర్నూలుకు మరో కారిడార్‌ను నిర్మించనున్నారు. ఇది వైజాగ్ నుంచి మొదలై సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు మీదుగా కర్నూలు చేరుతుంది. వీటి ప్రిలిమినరీ ఇంజనీరింగ్, ట్రాఫిక్ (పెట్) సర్వే తుది దశకు చేరింది. ఈ సర్వే నివేదికను నవంబరులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నట్లు తెలుస్తోంది.





## పాక్‌ను మళ్లీ ఉతికారేసిన భారత్

యూఎన్ఎస్‌సీలో పాక్‌ను భారత్ మరోసారి ఉతికారేసింది. కీలక డిబేట్‌లో కశ్మీర్లో మహిళల అంశాన్ని లేవనెత్తడంపై సీరియస్ అయింది. ఇది వారి అబద్ధాల వ్యాప్తి వ్యూహం ఆధారంగా చేపట్టిన రెచ్చగొట్టే చర్యగా వర్ణించింది. 'పాక్ సంబంధం లేని పొలిటికల్ ప్రాపగండాకు దిగింది. మీ దేశంలో హిందువులు, సిక్కులు, క్రైస్తవులు సహా మైనారిటీ మహిళల దుస్థితేంటో అందరికీ తెలుసు' అని యూఎన్‌లో పర్మనెంట్ రిప్రజెంటేటివ్ పర్వతనేని హరీశ్ అన్నారు.

## జగన్ సొంత ఆస్తులే ఇవ్వాలనుకున్నారు: సజ్జల

షర్మిలకు సొంత ఆస్తుల్లోనూ వైఎస్ జగన్ వాటా ఇవ్వాలనుకున్నారని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. గిఫ్ట్ డీడ్‌ను ఆమె దుర్వినియోగం చేసి, తల్లి పేరిట షేర్లుగా మార్చారని చెప్పారు. హైకోర్టులో స్టేటస్‌కో ఉన్నా ఆమె షేర్లు మార్చుకోవడంతోనే ఎన్‌సీఎల్‌టీలో జగన్ పిటిషన్ వేశారని, ఆస్తులు వెనక్కు తీసుకోవాలనే ఆలోచన ఆయనకు లేదన్నారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన ఆమెపై క్రిమినల్ కేసు పెట్టాలన్నారు.



## కరెంట్ బిల్లులు కట్టేవారికి బిగ్ షాక్

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం ప్రజలపై పడనుంది. 2022-23లో విద్యుత్ కొనుగోలు భారాన్ని వచ్చే నెల నుంచి వసూలు చేసేలా డిస్కంలకు ఈఆర్‌సీ అనుమతి ఇచ్చింది. దాదాపుగా ₹6072.86 కోట్లను ప్రజలే భరించాల్సి ఉండగా యూనిట్‌కు ₹1.21 చొప్పున 15 నెలల పాటు వసూలు చేస్తారు. 2019-20, 20-21 సంవత్సరాలకు ఇంధన సర్దుబాటు కింద ₹1.05 చెల్లించిన ప్రజలు తాజా భారంతో కలిపి అదనంగా యూనిట్‌కు ₹2.26 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

## ఇంటర్నేషనల్ లాగిన్.. స్విగ్గీ కొత్త ఫీచర్

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ 'ఇంటర్నేషనల్ లాగిన్' పేరుతో సరికొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. యూఎస్, కెనడా, జర్మనీ, యూకే, ఆస్ట్రేలియా, యూఏఈతో సహా 27 దేశాల్లో వినియోగదారులు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. భారత్‌లోని తమ కుటుంబ సభ్యులకు లేదా స్నేహితులకు ఫుడ్, నిత్యవసర వస్తువులు, గిఫ్ట్స్ ఆర్డర్ చేసేందుకు ఈ ఫీచర్ ఉపయోగపడుతుంది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డులు, యూపీఐతో చెల్లింపులు చేయొచ్చు.

## అరెస్ట్ చేయకపోయినా పొత్తు ఉండేదేమో: బాబు

గత ప్రభుత్వ హయాంలో తనను అరెస్ట్ చేయకపోయినా కూటమి పొత్తు ఏర్పడేదేమో అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్‌స్టాపబుల్ షోలో బాలకృష్ణ ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 'మనం నిమిత్తమాత్రులమే. విధి స్పష్టంగా ఉంటుంది. అరెస్ట్ చేయకపోయినా పొత్తు ఉండేదేమో. నా అరెస్ట్ పొత్తు నిర్ణయానికి మరింత ఊతమైంది. సరైన సమయంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పవన్ కళ్యాణ్ పొత్తు ప్రకటన చేశారు' అని అన్నారు.